క్లుప్తంగా

జగనన్న వల్లే పల్లెకు మంచి రోజులు

చిత్తూరు రూరల్: జగనన్న వల్లే పల్లెకు మంచి రోజులు వచ్చాయని..అన్ని విధాలుగా పల్లెలను బాగుచేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు మండలం బీఎన్‌ఆర్‌పేట గ్రామంలో శుక్రవారం 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి గడపలోను స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్యాగరాజులు, ఎంపీటీసీ సుదర్శన్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, దీలీప్, రాజేంద్ర, కోటీశ్వర్, ధర్మారెడ్డి, క్రిష్ణమూర్తి శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు కరపత్రాల పంపిణీ

పూతలపట్టు: మండలంలోని నాయకులు పలు చోట్ల జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి శుక్రవారం కరపత్రాన్ని, స్టిక్కర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసిలామణి, కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్, లోకనాథరెడ్డి, వెంకట రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా శ్రీరామ పట్టాభిషేకం


పట్టాభిషేకం చేస్తున్న వేదపండితులు

గుడిపాల: మండలంలోని కోలావూరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకాన్ని అట్టహాసంగా గ్రామస్తులు నిర్వహించారు. కోదండరామస్వామి దేవాలయంలో వారం రోజులుగా ప్రతిరోజూ అన్నదానంతో పాటు వినయ్‌ప్రసాద్‌రెడ్డి సంపూర్ణ రామాయణాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కోలావూరుకు చెందిన దామోదరనాయుడు, చిన్నబ్బనాయుడు ఆధ్వర్యంలో వేదపండితులు శ్రీరామ పట్టాభిషేకాన్ని నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ రాములవారి ఫోటోలను అందజేసి, అన్నదానం నిర్వహించారు.

వలంటీర్ మృతికి నివాళి

చిత్తూరు రూరల్: మండలం తాళంబేడుకు చెందిన వలంటీర్ వినోద్‌కుమార్(26) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వలంటీర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు త్యాగరాజులు, అమరనాథ్‌రెడ్డి, సంపత్ తదితరులు ఉన్నారు.

ప్రాఫిట్ షూ కంపెనీలో వైద్యశిబిరం


వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

చిత్తూరు రూరల్: నగరంలోని ప్రాఫిట్ షూకంపెనీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది పాల్గొన్నారు. వారికి వైద్యులు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస మూర్తి, జోనల్ మేనేజర్ దుర్గారావ్, ఏరియా మేనేజర్ ఇర్ఫాన్, స్టోర్ మేనేజర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ సదస్సు

చిత్తూరు రూరల్: నగరంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బీసీ సదస్సు నిర్వహించనున్నట్లు సభ్యులు రవి తెలిపారు. ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు.

సింగిల్ విండో మాజీ అధ్యక్షుడి మృతి


సుందరరామి రెడ్డి (ఫైల్)

తవణంపల్లె: మండలంలోని పల్లె చెరువుకు చెందిన మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సుందరరామి రెడ్డి(84) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతికి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గురుకువారిపల్లె ప్రకాష్‌రెడ్డి, గాంధీ బాబు, సురేష్‌బాబురెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, సుకేష్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి, మధుకుమార్, మురుగన్, చిట్టిబాబు, కుమార్, ఎంపీడీఓ హరికృష్ణారెడ్డి, భూ రీసర్వే డీటీ వెంకటరమణ, పలు పార్టీల నాయకులు, అధికారులు సుందరరామిరెడ్డి భౌతికాయంపై పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చేస్తున్న మేలు చెబితే చాలు

- అసత్యప్రచారాలను అడ్డుకుంటాం
- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద


ఐరాల: నాంపల్లెలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చినప్పటి లబ్ధిదారులకు ప్రభుత్వం చేసిన మేలు గురించి తెలియజేస్తే చాలు అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమ పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని 77 సచివాలయాల పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజాభిప్రాయ సర్వే చేయాలని చెప్పారు. ప్రజల అనుమతితో ఇంటింటికీ స్టిక్కర్లు అతికించాలన్నారు. ఇంటింటికి వెళ్లాక 82960 82960 నంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలన్నారు. ఎల్లో మీడియా, ప్రతిపక్షాలు ప్రతి చిన్న విషయాలను భూతద్దంలో చూపుతున్నాయని చెప్పారు. ఇలాంటి అసత్య ప్రచారాలను తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని కోరారు. చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు.

సంతపేటలో ప్రారంభం

స్థానిక 47వ డివిజన్ సుభాష్‌చంద్రబోస్ వీధిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈనెల 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజు 30 ఇళ్లు తగ్గకుండా పర్యటించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జగనన్న సచివాలయ నగర కన్వీనర్ ఇన్‌చార్జిలు రాంగణేష్, కోలాకిరణ్, ఏఎంసీ చైర్మన్ రాహుల్‌రెడ్డి కార్పొరేటర్లు మధురెడ్డి, చల్లాముత్తు, హరిణిరెడ్డి నాయకులు భూపేష్, కృష్ణారెడ్డి, శేఖర్, రాజా, రమణ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథిపై 'నమ్మకం'

ఐరాల: ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న జగనన్నపై ప్రజలకు నమ్మకం ఉందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. మండలంలోని నాంపల్లెలో శుక్రవారం మండల సచివాలయ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు కాలేదని, ఈ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. మట్టపల్లె, గుండ్లపల్లె, చుక్కావారిపల్లెలో మండల సచివాలయ అధ్యక్షుడు, నాయకులు ఇంటింటికీ తిరిగి స్టిక్కర్స్‌ను అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గణేష్ ప్రసాద్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ప్రసాద్, రాము పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్ - మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని మండల నాయకులతో కలసి ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు ప్రారంభించారు. గృహసారథులు, గ్రామ వలంటీర్లతో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ పాలనకు చిరునామా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రజలను, మహిళలను మోసగించిందన్నారు. తదనంతరం జగనన్నే మా నమ్మకం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, స్థానిక సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ ఉషా, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ చైర్మన్లు దత్తాత్రేయరెడ్డి, నారే సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, నాయకులు కృష్ణమూర్తి, దొరస్వామి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

తలపులపల్లిలో జగనన్నే మా భవిష్యత్

పూతలపట్టు: మండలంలోని తలపులపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కరపత్రాన్ని అందజేశారు. తలుపులకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో పెనుగొండ అబ్జర్వర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సింగిల్‌విండో అధ్యక్షులు ద్వారసామిరెడ్డి, వైస్‌ఎంపీపీ ద్వారకనాతరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రకాష్, పురుషోత్తం రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎంఎస్ మణి, షన్ముగం, ప్రవీణ్ పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు ఆశీర్వదించండి



గుడిపాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ బడుగు, బలహీన వర్గాలకు తోడుగా నిలిచారని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సాయి అన్నారు. గనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను శుక్రవారం మండలంలోని వసంతాపురం, 189కొత్తపల్లె, మరకాలకుప్పం, బొమ్మసముద్రం, నంగమంగళంలో ఇంటింటా వెళ్లి అతికించారు. వైఎస్సార్‌సీపీ అందించిన పథకాలు, చేసిన మంచిని ప్రజలకు వారు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజినీకాంత్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవి, రెడ్డప్ప, వెంకటేష్‌రెడ్డి, గుండు సాయి, కన్వీనర్‌లు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై వినతి

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలోని పలు సమస్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్‌ను తిరుపతిలో కలిసిన బీజేపీ జిల్లా నాయకులు చిట్టిబాబు వినతి పత్రం అందించారు. ఈమేరకు చిత్తూరు జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయాలన్నారు. చెన్నై నుంచి చిత్తూరుకు డైరెక్ట్ రైలును ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం చెన్నై నుంచి వేలూరు వరకు ఉన్న రైలును చిత్తూరు వరకు పొడిగించాలని కోరారు. రామేశ్వరం, యశ్వంత్‌పూర్, పాండిచేరి ప్రాంతాలకు వెళ్లే రైళ్లు చిత్తూరులో ఆగేలా చూడాలన్నారు. స్థానిక మెసానికల్ గ్రౌండ్ వద్ద రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి నిర్మించాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, గురుగణేష్, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక ట్రాన్స్‌కో సంతపేట సెక్షన్ పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ బాలచంద్ర తెలిపారు. తేనెబండ, వీరభద్రకాలనీ, మార్కెట్‌వీధి, ఆస్పత్రిరోడ్డు, రంగాచ్చారివీధి, బాజాలవీధి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు దీన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

కరణం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

బంగారుపాళెం: మండల కరణం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మొయిన్ స్కూల్ ఆవరణలో కరణం సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా భాస్కర్‌పిళ్లై, ప్రధాన కార్యదర్శిగా రవీంద్రప్రసాద్, కోశాధికారిగా సుబ్రమణ్యంపిళ్లైతో పాటుగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

గడప గడపలో సంక్షేమంపై ఆరా


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: ప్రతి డివిజన్‌లో సంక్షేమ పథకాలు అమలు తీరు తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం 35వ డివిజన్ ఖాదర్‌మిరాన్‌వీధిలో ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సత్వర ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని కొత్త పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా అధికారం అంటే బాధ్యత అనే విధంగా పాలన సాగుతోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రచారంపై ధ్యాస తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పలత, డివిజన్ నాయకులు కేపీ శ్రీధర్, కమిషనర్ అరుణ, మేయర్ అముద, డిప్యూటీమేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, కార్పొరేటర్ పూర్ణ నాయకులు సీతాపతి, రజినీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల గ్రామోత్సవం


బోడబండ్లలో సాగుతున్న గ్రామోత్సవం

బంగారుపాళెం: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బోడబండ్ల గ్రామంలో శుక్రవారం సీతారాముల గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. సాయంత్రం సీతారామ సమేత లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి చిత్ర పటాన్ని ప్రత్యేకంగా అంకరించిన పల్లకిపై కొలువుదీర్చి బోడబండ్ల, డేగలబండ, పరిసర గ్రామాల్లో మేళతాళాలు, కళాకారుల నృత్య ప్రదర్శనల నడుమ ఘనంగా ఊరేగించారు. స్వామి, అమ్మ వారికి పెద్ద సంఖ్యలో భక్తులు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, గ్రామ పెద్దలు వెంకటప్పబోయుడు, చిన్నస్వామి మండడి, మునస్వామినాయుడు, ఎంపీటీసీ హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

చిత్తూరు కలెక్టరేట్: ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో శుక్రవారం ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుల డిమాండ్లపై వారు చర్చించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్‌నాయుడు, జీవీ రమణ, సంఘ నాయకులు రెహానబేగం, దక్షిణామూర్తి, సుధాకర్, ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జీవనంపై ఉపన్యాసం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడ్ల బాలకృష్ణారెడ్డి

చిత్తూరు రూరల్: చైతన్య సాహితీ సంస్థ, హరివిల్లు లలితా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఓ ప్రైవేట్ హోటల్లో భాగవతం ఆధ్యాత్మిక జీవనం అంశంపై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఉపన్యాసకులు ఎడ్ల బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ భాగవతం హిందూ ధర్మంలో ఉత్తమ గ్రంథం అన్నారు. కార్యక్రమంలో చైతన్య సాహితి సంస్థ అధ్యక్షుడు నాగిరెడ్డి, హరినాయుడు, ఉషా రాణి, జయరామిరెడ్డి, రాజారత్నం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రసంగిస్తున్న టౌన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డార్విన్ క్రిష్టిదాస్, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

చిత్తూరు రూరల్: నగరంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. చర్చివీధిలోని టౌన్‌చర్చి, రీడ్స్‌పేట చర్చి, బీటీ మెమోరియల్ చర్చి, తెలుగులూథ్స్ చర్చి, హోసాన్నా మందిరాల్లో గుడ్డైపై దేను ఉద్దేశించి మత బోధకులు ప్రసంగించారు. ప్రధానంగా ఏడు వ్యాఖ్యాలపై క్రైస్తవులకు వివరించి..ఉపవాస దీక్షలను విరమించారు. అన్ని చర్చిలు క్రైస్తవులతో నిండిపోయాయి. ప్రత్యేక గీతాలాపనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఏసు ప్రభువును శిలువ సందేశాలను ఉద్దేశించి చిన్నారులు ప్రదర్శించిన నాటక సన్నివేశం ఆకట్టుకుంది. తదనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి యువసేన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

పూతలపట్టు: మండలంలోని పూతలపట్టు, అనంతాపురం, పి.కొత్తకోట, సామనత్తం, రంగంపేట క్రాస్ చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

తవణంపల్లె: మండలంలోని ఎగువ మత్యం సీఎస్ఐ చర్చిలో క్రైస్తవులు ఏసుప్రభువు వేషధారణతో వీధుల్లో ప్రార్థనలు చేస్తూ ఊరేగారు. అనంతరం చర్చిలో పాస్టర్ శ్యాంప్రసాద్ ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలు గురించి వివరించారు. మండలంలోని ఎగువ మత్యం, దిగువమత్యం, దిగువ తడకర, వీర్లగుడిపల్లె, తొడతర, గాజులపల్లె, కృష్ణాపురం, తవణంపల్లె, కె.పట్నం, కొంద్రాజుకాలువ, అరగొండ, ఐరాల క్రాస్, మారేడుపల్లె తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను ఘనంగా జరుపుకున్నారు.

గుడిమల్లంలో సినీ నటుడు గోపీచంద్



ఏర్పేడు: మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో సినీనటుడు గోపీచంద్ శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఆలయ పూజారి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చనలు, పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రూ.6.2 కోట్లతో ప్రగతి పరుగు

- చురుగ్గా విద్యుత్ కార్యాలయాల నిర్మాణాలు
- నెలాఖరుకు చిత్తూరు ఎస్‌పీఎం ప్రారంభం
- మరో రూ.2.3కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం


చిత్తూరులో తుదిదశకు చేరుకున్న విద్యుత్ మరమ్మతు కేంద్రం, పుంగనూరులో బీమ్ దశ పూర్తయిన నిర్మాణం

చిత్తూరు కార్పొరేషన్: నిత్యం ఏ రంగానికి అయినా విద్యుత్ అత్యవసరం తప్పనిసరి అయింది. అంత ప్రాముఖ్యత ఉన్న విద్యుత్ శాఖకు పలు ప్రాంతాల్లో కార్యాలయాలు, భవనాలు లేకుండా అధికార యంత్రాంగం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో విద్యుత్‌శాఖ మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన వెంటనే విద్యుత్ శాఖలో నిర్మాణాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని ట్రాన్స్‌కో పరిధిలో రూ.6.2 కోట్లతో భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వీటితో పాటు మరో రూ.2.3 కోట్లతో కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. వీటికి అనుమతులు వచ్చాక టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

నిర్మాణ పనులు ఇలా..

ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌కో పరిధిలో రూ.6.2 కోట్లతో నిర్మాణ పనులు చేస్తున్నారు. అందులో భాగంగా చిత్తూరు గిరింపేటలో రూ.80 లక్షలతో ఎస్‌పీఎం (ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రం) కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బాలారిష్టాలు ఏర్పడ్డాయి. చివరిదశకు వచ్చి పెండింగ్‌లో పడింది. దీంతో కాంట్రాక్టర్‌ను మార్పు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. దాదాపు సివిల్ పనులు చివరిదశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోపి కేంద్రాన్ని ప్రారంభించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులైతే వెంటనే బాగుచేయడానికి పుంగనూరులో రూ.1.1 కోట్లతో మరమ్మతు కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. పుంగనూరు డివిజన్ కార్యాలయంలో ఈఈ, డీఈ, ఈఆర్వో, ఏఈ కార్యాలయాలను లిఫ్ట్ సౌకర్యంతో రూ.2.50 కోట్లతో జీ+2 భవనం నిర్మించనున్నారు. సదుంలో రూ.90 లక్షలతో డీఈ, సబ్ ఈఆర్వో కార్యాలయాల పనులు ప్రారంభించనున్నారు. నాగలాపురంలో రూ.90 లక్షలతో డీఈ, ఏఈ, సబ్ ఈ ఆర్వో కార్యాలయాలను జీ+1 విధానంతో కట్టనున్నారు.

నివేదికలు రూ.2.3 కోట్లు

చిత్తూరు నగరంలో రూ.2.3 కోట్లతో కార్యాలయాలు, రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. కొన్ని సంవత్సరాల నుంచి ఉరుస్తున్న చిన్నపాటి వర్షానికి చిత్తూరు అర్బన్ ఈఈ కార్యాలయ స్థానంలో కొత్త భవనాన్ని రూ.1.50 కోట్లతో జీ+1 విధానంలో నిర్మించడానికి నివేదికలు పెట్టారు. ఉమ్మడి జిల్లా స్టోర్‌లో విద్యుత్ పరికరాలు రవాణా చేయడానికి కొత్తగా సీసీ రోడ్లు నిర్మించడానికి రూ.80 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు.

చురుగ్గా నిర్మాణాలు



ఉమ్మడి జిల్లాలో చురుగ్గా కార్యాలయాల నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈ నెలాఖరుకి చిత్తూరులోని విద్యుత్ మరమ్మతు కేంద్రాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పుంగనూరు మరమ్మతు కేంద్రం పనులు ప్రారంభించాం. పుంగనూరు, సదుం, నాగలాపురం కార్యాలయాల నిర్మాణ పనులు ప్రారంభించనున్నాం. చిత్తూరులో ఈఈ కార్యాలయం, స్టోర్‌లో రోడ్డు నిర్మాణానికి అనుమతి కోసం నివేదిక పెట్టాం.

–జగదీశ్వర్‌నాయుడు, డీఈ (నిర్మాణ విభాగం), ట్రాన్స్‌కో